# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 2 సంచిక : 35 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు శుక్రవారం 9 అక్టోబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :2 ISSUE :35 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE FRI 9 OCTOBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# ఏపీకి పెట్టుబడుల వెల్లువ..

## రూ.22.6 లక్షల కోట్లు సమీకరించాం

- నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు
- గ్లోబల్ ఇన్వెస్టర్లను సదస్సుకు హాజరు కావాలని ఆహ్వానించిన సీఎం చంద్రబాబు
- జూన్ 2024 నుంచి రూ. 22.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయన్న సీఎం
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారుతున్నామన్న చంద్రబాబు
- రాష్ట్రంలో 7.1 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి



**ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దశకు ఏపీ మారుతోందని, ప్రపంచ పెట్టుబడిదారులకు ఇదే సరైన సమయమని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని ఆయన గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆహ్వానించారు.**

పెన్ పవర్ డెస్క్:గురువారం ఢిల్లీలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి చంద్రబాబు ఈ సదస్సు కర్టెన్ రైజర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 2024 నుంచి ఇప్పటివరకు రాష్ట్రానికి రూ. 22.6 లక్షల కోట్ల విలువైన 714 ప్రాజెక్టుల రూపంలో పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలోని యువతకు 7.1 లక్షల ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. సాంకేతికత ఆధారిత పాలనతో వ్యాపార అనుమతులు, ప్రక్రియలను వేగవంతం చేస్తున్నామని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో ప్రతి రంగంలోనూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని చంద్రబాబు వివరించారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, రాయలసీమలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్, అమరావతిలో క్వాంటం వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ ఎకోసిస్టమ్స్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో ఏపీని ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్నామని అన్నారు."వేగం, విస్తరణ, స్థిరత్వం చోదకాలుగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌తో భాగస్వాములు కండి. రాష్ట్ర ప్రగతిలో పాలుపంచుకోండి" అని ప్రపంచ వ్యాపార నాయకులను, పెట్టుబడిదారులను చంద్రబాబు కోరారు. విశాఖ సదస్సు ఏపీ అభివృద్ధి ప్రస్థానంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**చంద్రబాబు పూర్తి ప్రసంగం ఇదిగో..**

వేదికను అలంకరించిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీ పియూష్ గోయల్ గారికి, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (జ××) ప్రతినిధులకు, దేశ విదేశాల నుంచి విచ్చేసిన పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడిదారులకు, మిత్రులకు, మీడియా ప్రతినిధులకు అందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు.

- మిగతా 2లో



## ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ..

## రాష్ట్రాభివృద్ధిపై కీలక వినతులు

- పధాని నరేంద్ర మోదీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ
- గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై కీలక ప్రతిపాదన
- 2027 గోదావరి పుష్కరాలకు ప్రత్యేక నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి
- రాష్ట్రంలో వర్షాభావం, వ్యవసాయ సంక్షోభంపై ప్రధానికి వివరణ
- విశాఖ మెట్రో, అమరావతి ఓఆర్ఆర్‌కు సహకారం కోరిన సీఎం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులు, అభివృద్ధి అంశాలపై ప్రధానితో చర్చించారు. గోదావరి-కావేరి నదుల అనుసంధానంతో దక్షిణాది రాష్ట్రాల నీటి కష్టాలు తీరతాయని,

- మిగతా 2లో



## సీఈసీ, కమిషనర్ల నియామకాలు రద్దు చేయాలి..

## సుప్రీంకోర్టులో పిటిషన్

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నియామకాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్
- ఇద్దరు కమిషనర్ల నియామకం, 2023 చట్టంపైనా పిటిషన్‌లో అభ్యంతరం
- సెలక్షన్ కమిటీ నుంచి సీజేఐని తొలగించడాన్ని ప్రశ్నించిన పిటిషనర్
- సీఈసీ రాజీనామా కోరుతూ దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలు

- మిగతా 2లో

## బీసీలే మా వెన్నెముక.. వారి రిజర్వేషన్లలో రాజీ లేదు

- బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామన్న లోకేశ్
- నేడు సుప్రీంకోర్టు నుంచి కీలక తీర్పును ఆశిస్తున్నామని వ్యాఖ్య
- స్థానిక ఎన్నికల తర్వాతే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తామని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకే తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ మంత్రి నారా లోకేశ్ మరోసారి స్పష్టం చేశారు. ఈ అంశం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని, న్యాయస్థానం నుంచి తీర్పు

- మిగతా 2లో

## ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలను చంద్రబాబు కొనసాగిస్తున్నారు

- పర్చూరు నియోజకవర్గంలో పర్యటించిన అనిత
- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న హోంమంత్రి
- గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించడం శుభపరిణామమని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ఈరోజు పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే

- మిగతా 2లో



## ఉక్రెయిన్‌పై రష్యా రాకెట్ దాడి..

## బస్టాప్‌లో 33 మంది పౌరుల మృతి

- ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడి
- తూర్పు ఉక్రెయిన్‌లోని క్రమటోర్స్క్ బస్టాప్‌పై బాంబుల వర్షం
- ఘటనలో 33 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయిన వైనం
- ఈ ఏడాదిలో ఇదే అతి పెద్ద సింగిల్ అటాక్
- ప్రతీకారం తీర్చుకుంటామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ హెచ్చరిక

- మిగతా 2లో




## క్యాన్సర్ మందుల ధరలకు కేంద్రం కళ్లెం..

## 70 శాతం వరకు తగ్గే ఛాన్స్

పెన్ పవర్ డెస్క్:క్యాన్సర్ చికిత్స తీసుకుంటున్న వారి కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ధరల నియంత్రణ పరిధిలో లేని అన్ని

- మిగతా 2లో

# ఈనెల 16న విశాఖలో వైసీపీ 'ఉత్తరాంధ్ర బీసీ గర్జన'

- బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ విధానాలను ఎండగట్టడమే లక్ష్యమన్న వైసీపీ
- బీసీలను చంద్రబాబు మోసం చేస్తున్నారని ఆరోపణ
- ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళతామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఉత్తరాంధ్రలోని బీసీ వర్గాల గొంతుకను బలంగా వినిపించేందుకు వైసీపీ సిద్ధమైంది. ఇందులో భాగంగా ఈ నెల 16వ తేదీన విశాఖపట్నంలో 'ఉత్తరాంధ్ర బీసీ గర్జన' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ సభకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పార్టీకి చెందిన

- మిగతా 2లో



## సాహిత్యంలో నోబెల్ ప్రైజ్

## కెనడా రచయిత్రి అన్నే కార్సన్‌కు విశిష్ట పురస్కారం

- 2026 సాహిత్య నోబెల్ పురస్కారం కెనడా రచయిత్రి అన్నే కార్సన్‌కు ప్రకటన
- సరికొత్త సాహిత్య ప్రక్రియలను సృష్టించినందుకు ఈ గౌరవం
- సంప్రదాయ శైలికి ఆధునికతను జోడించడంలో ఆమెది ప్రత్యేక పంథా
- కవిత్వం, అనువాదం, శాస్త్రీయ పాండిత్యాన్ని మిళితం చేసిన రచయిత్రి
- డిసెంబర్ 10న 12 మిలియన్ల స్వీడిష్ క్రోనార్ల బహుమతి ప్రదానం

- మిగతా 2లో



## ప్రముఖ నటుడు నానా పటేకర్ కన్నుమూత

పెన్ పవర్ డెస్క్: ప్రముఖ సినీ నటుడు నానా పటేకర్ (75) గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు గోవాలోని తన నివాసంలో అపస్మారక స్థితిలో

- మిగతా 2లో




## అది ఫేక్ ఫొటో.. నమ్మొద్దు

పెన్ పవర్ డెస్క్: సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది ఫేక్ ఫొటో అని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఎన్టీఆర్ అభిమానులు కొందరు తన ఫొటోను దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొంటూ సినీనటుడు ఎన్టీఆర్‌కు చెందిన

- మిగతా 2లో

# బాదినేని పల్లెలో నూతనంగా నిర్మించిన స్వర్ణ గ్రామపంచాయతీ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

**30 లక్షలతో నిర్మించిన మూడు సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే.**

**మండల తెలుగుదేశం పార్టీ కో కన్వీనర్ ముత్తుముల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలోఎమ్మెల్యే అశోక్ రెడ్డికి ఘన స్వాగతం.**





**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 8**

కొమరోలు మండలం బాదినేని పల్లి గ్రామంలో 36 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన స్వర్ణ గ్రామపంచాయతీ కార్యాలయానికి గురువారం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఆ గ్రామంలో నూతన స్వర్ణ గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సహకారంతో 36 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. బాదినేనిపల్లి పంచాయితీ క్లస్టర్ ఇంచార్జి, మండల తెలుగుదేశం పార్టీ కో కన్వీనర్ ముత్తుముల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్మాణం పనులు వేగవంతంగా జరిగాయి. కాగా పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా గురువారం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కొమరోలు మండలంలోని పలు గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసి 11.35 కోట్ల రూపాయలతో మంజూరైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా బాధినేని పల్లెలో నూతనంగా నిర్మించిన స్వర్ణ గ్రామపంచాయతీ భవనానికి అదే గ్రామంలో నిర్మించిన మూడు సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవం చేసేందుకు గురువారం బాధినేనిపల్లి గ్రామానికి చేరుకున్న గిద్దలూరు శాసనసభ్యులు అశోక రెడ్డికి మండల తెలుగుదేశం పార్టీ కోకన్వీనర్ ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో గ్రామం వెలుపల ఘన స్వాగతం లభించింది. ఆ సందర్భంగా అశోక రెడ్డిని ఎల్లారెడ్డి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి మేళతాళాలు తప్పెట్లతో బాణసంచా కాల్పులతో వేదిక వద్దకు తరలించారు. అక్కడ ఏర్పాటుచేసిన సీసీ రోడ్ల శిలాఫలకాలకు, నూతన స్వర్ణ గ్రామపంచాయతీ కార్యాలయానికి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తున్నదని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు మంజూరు చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. బాధినేనిపల్లి గ్రామంలో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని,సిసి రోడ్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని. అంతేకాక రాబోవు ఎన్నికలలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని పార్టీల అభ్యర్థులను బలపరచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, గిద్దలూరు శాసనసభ నియోజకవర్గంలో తనకు సంపూర్ణ మద్దతు ప్రకటించి తనకు సహాయ సహకారాలు అందిస్తూ ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో ముత్తుముల ఎల్లారెడ్డి తో పాటు ఆ గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు, కొమరోలు సహకార సంఘం అధ్యక్షులు ముత్తుముల సంజీవరెడ్డి, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొనేని వెంకటేశ్వర్లు యాదవ్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వీరం రెడ్డి శంకర్ రెడ్డి, పాలుగుల్ల మల్లికార్జున్ రెడ్డి,ఎడమకలు సహకార సంఘం అధ్యక్షులు బిజ్జం రవీంద్రారెడ్డి, గిద్దలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, డైరెక్టర్లు షేక్ హసీనా,, తిరుమలరెడ్డి, గజ్జలకొండ నారాయణ , మండల స్థాయి అధికారులు సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తన గ్రామ ప్రజలు విజ్ఞప్తి మేరకు తమ గ్రామానికి నూతన గ్రామపంచాయతీ కార్యాలయం మూడు సీసీ రోడ్ల ఏర్పాటుకు 63 లక్షల రూపాయలు మంజూరు చేయించిన శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి ముత్తుముల ఎల్లారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# నేడు ప్రకాశం జిల్లాలో సీఎం పర్యటన

**గర్భ కంద్రిక భూ సమస్యలకు పరిష్కారం**

**పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరు**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ అక్టోబర్ 08**

ప్రకాశం జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం పర్యటించనున్నారు. జరుగుమల్లి మండలంలోని నర్సింగోలు గ్రామంలో మీ భూమి మీ హక్కు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి సీఎం హాజరు కానున్నారు. ప్రత్యేకించి దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న గర్భ కంద్రిక భూ సమస్యలకు సీఎం పరిష్కారం చూపనున్నారు. మొత్తం 4 మండలాల్లో 8 గ్రామాల్లో విస్తరించిన 2915 ఎకరాల భూములను వివాదాల నుంచి తొలగించి 1301 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నారు. కొండపి మండలంలోని ఇలవర, వెన్నూరు, జరుగుమల్లి మండలం లోని పచ్చవ, వర్ధినేనిపాలెం, నర్సింగోలు, కె.బిట్రగుంట, నాగులుప్పలపాడులోని ఓబన్నపాలెం, సింగరాయ కొండలోని కాలికివాయ గ్రామాల్లో గర్భ కంద్రిక భూములకు వివాదాల నుంచి విముక్తి కల్పించనున్నారు. మొత్తంగా ఈ అక్టోబరు నెలలో 4.58 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలని సీఎం నిర్ణయించారు. ఉదయం అమరావతి నుంచి బయల్దేరి ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం నర్సింగోలుకు చేరుకోనున్నారు. గ్రామంలోని స్థానిక రైతులతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా మాట్లాడనున్నారు. 8 గ్రామాల్లోని రైతులకు గర్భకంద్రిక భూముల సమస్యలను పరిష్కరించి పట్టాలు ఇవ్వనున్నారు. మధ్యాహ్నం 12 గంలకు మీ భూమి-మీహక్కు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం బహిరంగ సభకు హాజరు అవుతారు. గ్రామసభలో పాస్ పుస్తకాలు పంపిణీ అనంతరం పార్టీ శ్రేణులతో సీఎం సమావేశం కానున్నారు. సాయంత్రం 5.30 గంటలకు అమరావతికి చేరుకుంటారు.



# స్వచ్ఛ కందుకూరుకు అందరూ సహకరించాలి

### - మున్సిపాలిటీకి కొత్తగా కేటాయించిన 8 ఈ-ఆటోలు, ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి

### -కందుకూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం-9 కోట్లతో డంపింగ్ యార్డును అభివృద్ధి చేస్తున్నాం

**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 8:**

స్వచ్ఛ కందుకూరు సాధనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కందుకూరు మున్సిపాలిటీకి కొత్తగా 8 ఈ-ఆటోలను రాష్ట్ర ప్రభుత్వం అందించగా మున్సిపల్ కార్యాలయం వద్ద గురువారం ఆయన వాటిని ప్రారంభించారు. స్వచ్ఛతకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారాన్ని స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రకు కేటాయించి స్వచ్ఛత ప్రాధాన్యాన్ని తెలియజేస్తోంది అని అన్నారు. ప్రతిఇంట్లో తడిచెత్త, పొడి చెత్తను వేరుచేసి సిబ్బందికి అందజేయాలి. మున్సిపల్ సిబ్బంది సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.స్వచ్ఛతలో కందుకూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం. త్వరలోనే దూబగుంట వద్దనున్న సెగ్రిగేషన్ కేంద్రాన్ని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. కందుకూరు పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇళ్లకు వచ్చే ఈ ఇ-ఆటోల వాహనాల్లోనే తడి-పొడి చెత్తను వేరు చేసి అందించాలి. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్





కందుకూరు మున్సిపాలిటీకి కొత్తగా 8 ఈ-ఆటోలు కేటాయించారని, పర్యావరణానికి హాని చేయని బ్యాటరీ వాహనాల ద్వారా చెత్త సేకరణ జరుగుతుందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు.మున్సిపల్ కమిషనర్ కే.అనూష అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీను, బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రఫీ, రూబీ, దామా రాంబాబు, చుండూరి శ్రీను, ఘట్టమనేని సుబ్బారావు, రాయపాటి శ్రీను, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పోకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

-మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని సూచన





**వలేటివారిపాలెం పెన్ పవర్, అక్టోబర్ 8**

వలేటివారిపాలెం మండలం పోకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, పాఠశాల ఆవరణను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో విద్యా బోధన, మధ్యాహ్న భోజనం, ఇతర మౌలిక సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ మధ్యాహ్న భోజనం అందించాలని ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నారు.

## పొదిలి మండలంలో ముగిసిన పోషణ మాసోత్సవాల వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, అక్టోబర్ 8**

మండలంలో తొమ్మిదవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల వేడుకలు ముగిశాయి. ఈ సందర్భంగా మండలంలోని ఓబులక్కపల్లి గ్రామంలో గురువారం నాడు ముగింపు సభ జరిగింది. సభకు పొదిలి ఐసిడిఎస్ సిడిపిఓ పి. సుధా మారుతి అధ్యక్షత వహించారు. అలాగే సభకు ముఖ్య అతిథిగా ఆవుల వెంకట సుబ్బారెడ్డి తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఐదు అంశాలపై పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. అలాగే గర్భవతులకు సీమంతం వేడుకలను కూడా అట్టహాసంగా నిర్వహించారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లను సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు కూడా పాల్గొన్నారు.

## వివాదాస్పద భూములపై అధికారుల విచారణ



**పుల్లల చెరువు పెన్ పవర్ అక్టోబర్ 8**

పుల్లలచెరువు మండలంలోని నరజాముల తాండాలో రెవెన్యూ, అటవీ శాఖల మధ్య వివాదంగా ఉన్న భూములపై అధికారులు విచారణ చేపట్టారు. మార్కాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) శివరామిరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు, సర్వే శాఖ సిబ్బంది, గ్రామ పెద్దలతో కలిసి సంబంధిత భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వివాదానికి కారణమైన భూముల హద్దులు, భూమి స్వభావం, రెవెన్యూ మరియు అటవీ శాఖల పరిధికి సంబంధించిన వివరాలను అధికారులు పరిశీలించారు.సర్వే శాఖ సిబ్బంది భూముల హద్దులను పరిశీలిస్తూ క్షేత్రస్థాయిలో వివరాలను నమోదు చేశారు. అలాగే గతంలో ఉన్న రెవెన్యూ రికార్డులు, అటవీ శాఖకు సంబంధించిన రికార్డులు, భూముల వాస్తవ పరిస్థితులను పరిశీలించి పూర్తి వివరాలను సేకరించినట్లు తెలిసింది.ఈ సందర్భంగా గ్రామ పెద్దల నుంచి కూడా భూములకు సంబంధించిన వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు.వివాదానికి శాశ్వత పరిష్కారం చూపేందుకు అన్ని శాఖల రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయి పరిస్థితులతో సరిపోల్చి నివేదిక రూపొందించనున్నట్లు అధికారులు తెలిపారు.రెవెన్యూ, అటవీ శాఖల మధ్య నెలకొన్న భూ వివాదానికి అధికారులు సమగ్ర విచారణ చేపట్టడంతో సమస్యకు పరిష్కారం లభిస్తుందని నరజాముల తాండా గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మల్లిఖార్జున్ నాయుడు, అటవీ శాఖ అధికారులు, రెవిన్యూ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 27వ ప్రపంచ దృష్టి దినోత్సవం

### దృష్టి లోపాలపై అవగాహన డాక్టర్ జి .కె మోహన్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 08**

గిద్దలూరు లోని బాలికల ఉన్నత పాఠశాల లో 27వ ప్రపంచ దృష్టి దినోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరుకు చెందిన ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్. జి. కె.మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ దృష్టి దినోత్సవ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరము అక్టోబరు నెల రెండోవారంలో గురువారం రోజు నిర్వహించబడుతుందన ప్రపంచవ్యాప్తంగా 285 మిలియన్ల ప్రజలు దృష్టిలోపంతో బాధపడుతున్నారని. వీరిలో పూర్తిగా చూపు లేని వారు 39 మిలియన్లు ప్రజలు ఉన్నారన్నారు. వీరిలో దాదాపు 90శాతం ప్రజలు అభివృద్ధి చెందిన దేశాలలోనే ఉన్నారన్నారు 50 సంవత్సరములు పైబడిన వారు దాదాపు 82శాతం అందత్వంతో బాధపడుతున్నారన్నారు. ఈ అందత్వానికి ముఖ్య కారణాలు, దృష్టిలోపాలు వీటిలో హ్రస్వ దృష్టి,దూర దృష్టి , చత్వారము. వీరికి కంటి పరీక్షల నిర్వహించి కంటి అద్దాల ద్వారా నివారించవచ్చును. 15 సంవత్సరములు పైబడిన పాఠశాల విద్యార్థిని విద్యార్థులు దాదాపు 19 మిలియన్లు మంది హర్షదృష్టితో బాధపడుతున్నారు. ఈ దృష్టిలోపములు నివారించాలంటే పుట్టిన ప్రతి బిడ్డకు 6వనెల, 9వ నెల లోపు ఒక లక్ష ఇంటర్నేషనల్ యూనిట్స్ విటమిన్" ఏ" ద్రావణము ఇప్పించాలని, 18వ నెల నుండి ఐదు సంవత్సరాలు వచ్చే అంతవరకు రెండు లక్షల ఇంటర్నేషనల్ విటమిన్ "ఏ" ద్రావణము ఇప్పించాలన్నారు. శుక్లాలు అనగా క్యాటరాక్ట్ ,వీటిని ఐ.ఓ.ఎల్ అనే ఆపరేషన్ ద్వారా నివారించవచ్చుడయాబెటిస్ రక్తపోటు వలన వచ్చే రెటినోపతి మరియు నెఫ్రోపతి వ్యాధులను, అలాగే వృద్ధాప్యం వలన వచ్చే మ్యాక్యులర్ డిజనరేషన్, మాక్యులర్ ఎడిమా అనే కంటి వ్యాధులను లేజర్ చికిత్స ద్వారా నివారించవచ్చునన్నారు. మరీ ముఖ్యంగా రక్తపోటు అనగా బీపీ వ్యాధి, డయాబెటిస్ అనగా చక్కెర వ్యాధి కలవారు ప్రతి ఆరు నెలలకోసారి కంటిలోని రెటీనాను కంటి వైద్యునిచే పరీక్షించుకోవాలి. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఇన్చార్జ్ ఎంఈఓ పి. నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ ఆకుకూరలు,కూరగాయలు మంచి పోషక ఆహార పదార్థాలను ఆహారంగా తీసుకోవాలన్నసరు అక్టోబర్ నెల 30 వరకు దాదాపు 1000 రూపాయలు గల కంటి రెటీనా పరీక్షలు స్థానికంగా ఉన్న డాక్టర్. జి.కె.మోహన్ రెడ్డి కంటి ఆసుపత్రి యందు ఉచితంగా నిర్వహించుకొనవచ్చునసన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజుపాలెం టిడిపి నేతలు కార్యకర్తలు

### నేతలు,కార్యకర్తలు ఏర్పాటుచేసిన జన్మదిన కేక్ కట్ చేసి వారికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి





**కొమరోలు పెన్ పవర్ అక్టోబరు 8**

గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి రాజుపాలెం తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు గురువారం ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజుపాలెం నుంచి పాయలపల్లె వరకు రెండున్నర కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్న బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని రాజుపాలెం పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు, గిద్దలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో అశోక్ రెడ్డికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు భారీ కేక్ ఏర్పాటు చేశారు. శంకుస్థాపన అనంతరం నేతలు కార్యకర్తల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి భారీ కేకులు కట్ చేయగా, హ్యాపీ బర్త్డేటు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అంటూ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పలువురు ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయగా, తనపై ఉన్న అభిమానంతో తనకు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రత్యేకంగా కేక్ ఏర్పాటు చేసి తనతో కట్ చేయించిన రాజుపాలెం తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలకు అభిమానులకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఆ కార్యక్రమంలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, కొమరోలు సహకార సంఘం అధ్యక్షులు ముత్తుముల సంజీవరెడ్డి, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, ఎడమకల్లు సహకార సంఘం అధ్యక్షులు బిజ్జం రవీంద్రారెడ్డి, గిద్దలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు షేక్ హసీనా, బిజ్జాల తిరుమలరెడ్డి, గజ్జలకొండ నారాయణ, రాజుపాలెం తెలుగుదేశం పార్టీ నేతలు పాండు, రామస్వామి, తోట వెంకటేశ్వర్లు, తోట వెంకటరావు, షేక్ దాదా భాష, పటాన్ మహబూబ్ ఖాన్,సలీం, కొమరోలు మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ వంగ ఆశాజ్యోతి, ఎంపీడీవో రమేష్ బాబు, తాసిల్దార్ భాగ్యలక్ష్మి, పంచాయతీరాజ్ ఏఈ జి ఈరయ్య తో పాటు రాజుపాలెం స్వర్ణ గ్రామ సిబ్బంది, పలువురు తెలుగుదేశం పార్టీ మండల స్థాయి నేతలు కార్యకర్తలు రాజుపాలెం పంచాయతీకి చెందిన నేతలు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డీఆర్వో ఎం.శ్రీదేవికి అభినందనలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే అన్నా

**మార్కాపురం పెన్ పవర్ అక్టోబర్ 08**

మార్కాపురం జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎం.శ్రీదేవిని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అన్నా రాంబాబు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన డీఆర్వో శ్రీదేవికి మొక్కను అందజేసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. జిల్లా ఏర్పాటు తర్వాత రెవెన్యూ వ్యవహారాల్లో ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని, ప్రజలకు మెరుగైన



సేవలు అందించాలని ఆకాంక్షించారు.గతంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవం ఉన్న ఎం.శ్రీదేవి మార్కాపురం నూతన జిల్లాకు డీఆర్వోగా రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారంలో ఆమె అనుభవం జిల్లాకు ఉపయోగపడుతుందని అన్నా రాంబాబు అన్నారు. అనంతరం జిల్లాలోని పలు రెవెన్యూ సమస్యలు, ప్రజల నుండి వస్తున్న వినతులపై ఇరువురు చర్చించినట్లు తెలిసింది.

## గిద్దలూ రు లో మున్సిపాలిటీ తాగునీటి బోర్ల.. కేబుల్ వైర్ల చోరీలు!

### మూడు బోర్ల కేబుల్ చోరీ





**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 08**

గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు తాగునీటిని అందించే మంచినీటి బోర్లకు సంబంధించిన విద్యుత్ కేబుల్ వైర్లు వరుసగా చోరీకి గురవుతున్నట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 5 వార్డులో ఒకబోరు , అమ్మవారి శాల సమీపంలో 2 బోర్ల విద్యుత్ కేబుల్ చోరీకి గురైంది. బోర్ల వద్ద విద్యుత్ కేబుల్ వైర్లు చోరీకి గురికావడంతో బోర్ల నిర్వహణకు అంతరాయం ఏర్పడుతుంది . ఇటీవల కాలంలో ఓ మున్సిపల్ బోర్కు సంబంధించిన విద్యుత్ కేబుల్ వైర్లు చోరీకి గురైన సంఘటన జరిగినట్లు తెలుస్తుంది. మున్సిపాలిటీ పరిధిలోని బోర్లు ప్రజలకు తాగునీటి సరఫరాలో కీలకంగా ఉండటంతో, వాటి విద్యుత్ కేబుల్ వైర్లు చోరీకి గురైతే నీటి సరఫరాపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో బోర్లకు సంబంధించిన సామగ్రి చోరీకి గురికాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి చోరీకి గురైన బోర్ల వివరాలను పరిశీలించడంతో పాటు, అన్ని మున్సిపల్ బోర్లను తనిఖీ చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. అవసరమైన చోట్ల బోర్లకు రక్షణ ఏర్పాటు చేసి, రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా పెట్టాలని కోరుతున్నారు. అలాగే వరుసగా జరుగుతున్న చోరీలపై విచారణ చేపట్టి బాధ్యులను గుర్తించేందుకు పోలీసుల సహకారం తీసుకోవాలని స్థానికులు సూచిస్తున్నారు. ప్రజలకు తాగునీరు అందించే మున్సిపల్ బోర్ల రక్షణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు.

## రైతుల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేయాలి

### పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఇమాంస

**పొదిలి, పెన్ పవర్, అక్టోబర్ 8**

రైతుల శ్రేయస్సు ధ్యేయంగా మార్కెట్ కమిటీ అధికారులు, పాలకవర్గ సభ్యులు కృషి చేయాలని పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస కోరారు. గురువారం నాడు స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో సాధారణ సమావేశం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన చైర్మన్ ఇమాంస మాట్లాడుతూ రైతులు అన్ని విధాల సుభిక్షంగా ఉండేటట్లు తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు. సమావేశంలో 20 26 సంవత్సరానికి సంబంధించిన జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మాసాలకు సంబంధించిన ఆదాయ, వ్యయ వివరాలను పరిశీలించి ఆమోదించడం జరిగింది. అలాగే పొదిలి మార్కెట్ కమిటీ కార్యాలయంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి యూనిఫారాలను పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో చైర్మన్ వైస్ చైర్మన్ పి. తిమోతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 11.35 కోట్ల రూపాయలతో మంజూరైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి

**పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో అశోక్ రెడ్డి సుడిగాలి పర్యటనతో గ్రామాల్లో ఏర్పడిన సందడి పండుగ వాతావరణం.**

**ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి గ్రామాలు వెలుపల ఘన స్వాగతం పలికి మేళతాళాలతో శిలాఫలకాల వద్దకు చేర్చిన కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు.**





**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 8**

కొమరోలు మండలానికి 11.35 కోట్ల రూపాయలతో మంజూరైన అభివృద్ధి పనులకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గురువారం శంకుస్థాపనలు ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. పల్లె పండుగ 3.0 కార్యక్రమ సందర్భాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గురువారం కొమరోలు మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ఆయన పర్యటన సందర్భంగా గ్రామాలలో సందడి,పండుగ వాతావరణం ఏర్పడింది. తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు తమ గ్రామానికి వచ్చిన శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి గ్రామాల వెలుపల శాలువా పూల మాలలతో గజమాలతో ఘన స్వాగతం పలికి మేళ తాళాలు తప్పెట్లతో వేదిక వద్దకు తరలించారు. రాజుపాలెం నుంచి పాయలపల్లె వరకు గల మెటల్ రోడ్డును బిటి రోడ్డుగా అభివృద్ధి చేయుటకు రెండున్నర కోట్ల రూపాయలు మంజూరు కాగా, సదురు పనులకు గురువారం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి రాజుపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన శిలాఫలకానికి శంకుస్థాపన చేశారు. ఆ కార్యక్రమంలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, కొమరోలు సహకార సంఘం అధ్యక్షులు ముత్తుముల సంజీవరెడ్డి, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భోనేని వెంకటేశ్వర్లు యాదవ్, గిద్దలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు షేక్ హసీనా,బిజ్జాల తిరుమల్ రెడ్డి, గజ్జలకొండ నారాయణ, ఎడమకళ్ళు సహకార సంఘం అధ్యక్షులు బిజ్జం రవీంద్రారెడ్డి, దద్దవాడ మాజీ సర్పంచ్ బిజ్జం వెంకట్రామిరెడ్డి, కొమరోలు వార్డు మెంబర్ షేక్ సుభాని, మల్లికార్జున్ రెడ్డి కరీముల్లా ఖాజావలి, రాజుపాలెం తెలుగుదేశం పార్టీ నేతలు షేక్ దాదాభాష,పఠాన్ మహబూబ్ ఖాన్,పాండు, రామస్వామి, తోట వెంకటేశ్వర్లు,తోట వెంకటరావు తదితర నేతలు కార్యకర్తలతో పాటు మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ వంగ ఆశాజ్యోతి,ఎంపీడీవో రమేష్ బాబు, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్,ఏవో సయ్యద్ కలిముల్లా ఖాద్రి, తాసిల్దార్ భాగ్యలక్ష్మి, పంచాయతీరాజ్ ఏఈ జి ఈరయ్య, రాజుపాలెం స్వర్ణ గ్రామ సిబ్బంది, పలు శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి బాదినేని పల్లె గ్రామాన్ని సందర్శించి ఆ గ్రామంలో 36 లక్షల రూపాయలతో నిర్మించిన స్వర్ణ గ్రామపంచాయతీ కార్యాలయానికి,30 లక్షల రూపాయలతో నిర్మించిన మూడు సిసి రోడ్లకు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం రెడ్డి చర్ల, సూరవారిపల్లె పంచాయతీలలో పర్యటించి సీసీ రోడ్ల కు శంకుస్థాపనలు చేశారు. అల్లినగరం పంచాయతీలోని వట్టి వేపమానుపల్లెలో ఏర్పాటు చేయనున్న సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. బ్రాహ్మణపల్లి పంచాయతీలోని మిట్టమీదిపల్లి గ్రామంలో నిర్మించి తలపెట్టిన సిసి రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం కొమరోలు లోని మూడు వీధులలో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్లకు, తాటిచెర్ల గ్రామానికి మంజూరైన బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆయన పర్యటనలో మండలంలోని తెలుగుదేశం పార్టీ తోపాటు జనసేన, బిజెపి పార్టీల నేతలు, కార్యకర్తలు అభిమానులు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్యారిమి పండుగ జెండా మహోత్సవంలో ముత్తుముల క్రిష్ణ కిశోర్





**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 08**

గిద్దలూరు పట్టణంలోని మాయాబజార్‌లో శ్రీ హజరత్ మహబూబ్ సుబానీ (దస్తగిరి స్వామి) వారి గ్యారిమి పండుగ సందర్భంగా నిర్వహించిన జెండా మహోత్సవంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక (దువా)ప్రార్థనలు నిర్వహించారు. గ్యారిమి పండుగ సందర్భంగా నిర్వహించిన జెండా మహోత్సవంలో భక్తులు, ముస్లిం మత పెద్దలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిష్ణ కిశోర్ రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరులో అన్ని మతాల ప్రజలు సోదరభావంతో, శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవడం అభినందనీయమని ముస్లిం సోదరులు అందరికీ గ్యార్మీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో షేక్ జాఫర్, అహ్మద్ భాషా, నాయబ్ రసూల్, పట్టణ అధ్యక్షుడు సయ్యద్ షాహాన్ షా వలి,దుత్తా బాల ఈశ్వరయ్య,గోడి ఓబుల్ రెడ్డి,బూనబోయిన చంద్ర శేఖర్, మద్దిలేటి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీ.. ఫ్రిజ్ రిపేర్ల నందు ఉచిత శిక్షణ

**ఒంగోలు కలెక్టరేట్, పెన్ పవర్ అక్టోబర్ 08**

రూడ్ సెట్ సంస్థలో ఈ నెల 12 వ తేదీ నుండి యువకులకు 30 రోజుల పాటు ఏసీ.. ఫ్రిజ్ రిపేర్ల నందు నందు ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రారంభం అవుతుందని సంస్థ డైరెక్టర్ పి శ్రీనివాస రెడ్డి తెలియజేశారు ఈ శిక్షణ కార్యక్రమం కు గ్రామీణ ప్రాంతంలోని నిరుద్యోగ యువకులు అర్హులు వయసు 19 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలు కలిగి ఉండాలని, అలాగే ఆధార్ కార్డ్ రేషన్ కార్డ్ కలిగి ఉండాలని తెలిపారు. శిక్షణ కాలంలో శిక్షణతో పాటు భోజనం, వసతి సౌకర్యాలు ఉచితంగా కల్పించబడుతుందని తెలియజేశారు. మరిన్ని వివరాలకు 9573363141 నెంబర్ ను సంప్రదించవలసిందిగా కోరారు.

## తౌషిక్.. మౌలాబి మృతుల కారకులను కఠినంగా శిక్షించాలి

**- 12 న మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మహా ధర్నా**

**- జయప్రదం చేయాలని ముస్లిం ప్రజా సంఘాల పిలుపు**





**ఒంగోలు టౌన్, పెన్ పవర్ అక్టోబర్ 08**

తౌషిక్.. మౌలాబి మృతులకు కారకులైన దోషాలను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12వ తేదీన ఎంఆర్‌పీఎస్ నాయకులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఒంగోలు జిల్లా కలెక్టరేట్ వద్ద జరుగనున్న మహాధర్నా ను విజయవంతం చేయాలని ముస్లిం ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఆ మేరకు ముస్లిం నాయకుల ఆధ్వర్యంలో నగరంలోని పలు మసీదుల వద్ద మహా ధర్నా కార్యక్రమ ప్రచార కరపత్రాల ద్వారా విస్తృత ప్రచార కార్యక్రమం చేపట్టారు. తౌషిక్ ను హత్య చేసి ఆత్మహత్య గా చిత్రీకరించిన చైతన్య నవోదయ పాఠశాల యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ తౌషిక్ తల్లి మౌలాబి ఆరునెలల సుదీర్ఘ పోరాటం చేసినా ఎటువంటి ఫలితం లేకపోగా కోచింగ్ సెంటర్ ముందు నిరాహార దీక్ష కు కూర్చొని ఉంటే అవమానిచారని తన బిడ్డ చావుకు కారణమైన వారిని ప్రభుత్వం లోని పెద్దలు, పోలీసు అధికారులు కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి విసుగు చెంది తన బిడ్డ మరణానికి కారణమైన వారి పేర్లతో పాటు తన ఆత్మహత్య కు కారణాలను మౌలిబి లిఖిత పూర్వకంగా ను సెల్ఫి వీడియో చిత్రీకరణ ద్వారా మరణవాగ్మూలం ఇచ్చినప్పటికీ దోషుల మీద కేసులు నమోదు చేసి అరెస్టు చేయలేదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా దళిత సోదరులు ముస్లిం సోదరులు తరలి వస్తున ఈ కార్యక్రమానికి అందరూ హాజరవ్వాలని బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు దళిత ముస్లిం ఐక్య పోరాటంగా కొనసాగాలని, అన్యాయాన్ని ప్రశ్నించాలని, బాధిత కుటుంబానికి అండగా నిలబడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సామాజిక హక్కుల వేదిక కన్వీనర్ పఠాన్ కరిముల్లా ఖాన్, ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మహ్మద్ రఫీ,ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్,ఆవాజ్ జిల్లా నాయకులు సయ్యద్, షేక్ అబ్దుల్ రవూఫ్, షేక్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే మంద కృష్ణ మాదిగ గిద్దలూరు పర్యటన

**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 08**



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ శుక్రవారం గిద్ద లూరు రానున్నారని గిద్ద లూరు నియోజకవర్గ ఎమ్ ఎస్ పి ఇంచార్జ్ కొండేపోగు దేవ ప్రభాకర్, ప్రోగ్రామ్ ఇంచార్జి, ఎంఎస్పీ జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ వై కె విశ్వనాధ్ తెలిపారు. ఇటీవల ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం లోని శ్రీ చైతన్య స్కూల్ లో చదువుచున్న సయ్యద్ తౌషిద్, అతని తల్లి మౌలాబీ మరణానికి కారణమైన శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం ను అరెస్టు చేయాలనే డిమాండ్ తో ఈనెల 12 న ఒంగోలు లో కలెక్టరేట్ వద్ద తలపెట్టిన భారీ ధర్నా ను జయప్రదం చేయాలనే కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం గిద్దలూరు పట్టణం లోని షాదిఖానా లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిధిగా మంద కృష్ణ మాదిగ హాజరు కానున్నారని, ఈ సమావేశానికి గిద్దలూరు నియోజకవర్గం లోని ముస్లిం మైనారిటీ, దళిత బహుజన సంఘాల నాయకులు, ప్రజాస్వామ్య వాదులు భారీగా హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దేవ ప్రభాకర్ కోరారు.

## మహిళా సాధికారతను చాటి చెప్పేలా అవగాహనా ర్యాలీ






**ఒంగోలు క్రైమ్, పెన్ పవర్ అక్టోబర్ 08**

మహిళా సాధికారతతో పాటు మహిళలకు సంబంధించిన చట్టాలు, ముఖ్యంగా సెక్షన్ 498-ఏ కు సంబంధించిన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఒంగోలు పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా న్యాయస్థానం ప్రాంగణం నుంచి చర్చి సెంటర్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్.. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. సత్యానంద్ ప్రారంభించారు. ర్యాలీ అనంతరం చర్చి సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేసి మహిళా సాధికారత, మహిళల హక్కులు, మహిళలకు సంబంధించిన చట్టాలు, చట్టపరమైన రక్షణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళలు తమ హక్కులను తెలుసుకుని, అవసరమైనప్పుడు చట్టపరమైన సహాయం పొందాలని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు సి.హెచ్. రాజ్యలక్ష్మి, పి. లలిత పూర్ణిమ, జి. దీనా, కె. శ్యాంబాబు, పర్మినెంట్ లోక్ అదాలత్ ఛైర్మన్ తిరుమలరావు, సీనియర్ సివిల్ న్యాయమూర్తి వి. పల్లవి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జ్ కార్యదర్శి.. సీనియర్ సివిల్ న్యాయమూర్తి సి.హెచ్. రామకృష్ణ, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు కోమలవల్లి, వి. వెంకటేశ్వరరావు, న్యాయవాదులు, అంగన్వాడీ సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మహిళలకు తమ హక్కులు, చట్టపరమైన రక్షణలపై అవగాహన కల్పించడం ద్వారా మహిళా సాధికారతను మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

## సి ఎస్ పురం లో డిస్లెక్షియా అవేర్నెస్ డే అవగాహన ర్యాలీ






**సి.ఎస్.పురం,పెన్ పవర్ అక్టోబర్ 8**

మండల కేంద్రంలోని సి.ఎస్.పురం (ఎస్టీ) మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో గురువారం డిస్లెక్షియా అవేర్నెస్ డే సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారులు జె. ప్రసాదరావు, బూదాల డేవిడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కీపోగు అంటోని ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యాశాఖాధికారులు జె ప్రసాదరావు, బూదాల డేవిడ్ మాట్లాడుతూ డిస్లెక్షియా అనేది వ్యాధి కాదని, మెదడు సమాచారాన్ని స్వీకరించి, ప్రాసెస్ చేసే విధానానికి సంబంధించిన న్యూరో కండిషన్ అని తెలిపారు. ఇందులో డిస్గ్రఫియా,డిస్కల్కులియా, డైస్ప్రాక్సియా, డిస్ఫసీయా అనేటువంటి రకాల కండిషన్స్ ఉంటాయని అన్నారు ఇలాంటి పిల్లలను ఇతర విద్యార్థులతో పోల్చకుండా వారి సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించాలన్నారు డిస్లెక్షియాతో పాటు డైస్గ్రాఫియా వంటి అభ్యసన సంబంధిత వివిధ పరిస్థితులపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని,పాఠశాలలో చదవడం, రాయడం, అక్షరాలను గుర్తించడం, పదాలను పలకడం వంటి అంశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులను ప్రారంభ దశలోనే గుర్తించాలని తెలిపారు. వారి అభ్యసన సామర్థ్యానికి అనుగుణంగా ప్రత్యేక బోధనా పద్ధతులను రూపొందించి విద్యాబోధన అందించాలని సూచించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేస్తే ఇలాంటి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు విద్యాపరంగా ముందుకు తీసుకెళ్లవచ్చన్నారు.విద్యార్థుల్లో డిస్లెక్షియాపై అపోహలను తొలగించి, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందించాలన్నారు అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు అవగాహన నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు జె ప్రసాదరావు, బూదాల డేవిడ్, హెచ్ఎం లక్కి పోగు ఆంటోనీ, భవిత సెంటర్ ఐఇఆర్టి వెంకట్రావు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీబీ రహిత భారత్‌కు 'జోష్' టీములు




**మార్కాపురం పెన్ పవర్ అక్టోబర్ 08**

క్షయ రహిత భారత్ లక్ష్యంగా జాయింట్ స్క్వాడ్ ఫర్ హెల్త్ (జోష్) టీములను ఏర్పాటు చేశామని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కే. రాహుల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మై భారత్ వాలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు, ఆశాలు, ఏఎన్ఎంలతో ఈ టీములు టీబీపై అవగాహన, సకాలంలో గుర్తింపు, ఆరు నెలల చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పిస్తాయన్నారు. నిక్షయ్ పోషణ యోజన కింద రూ.6 వేలు, నిక్షయ్ మిత్రల ద్వారా పౌష్టికాహారం అందిస్తామన్నారు. కోర్టు సెంటర్ అరవింద ఘోష్ పి హెచ్ సి లో వాలంటీర్లకు అవగాహన కల్పించామని డి ఎం హెచ్ ఓ డాక్టర్ పి.బి. మనశ్రే తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యాగ్నిక్, డాక్టర్ రోహిత్ నాయక్, డాక్టర్ హను సందీప్, డాక్టర్ శ్రావణ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మాగుంట అభ్యర్థన

**- మచిలీపట్నం టూ కర్నూలు మధ్య కొత్త రైలు సేవలకు ఆమోదం**

**ఒంగోలు టౌన్, పెన్ పవర్ అక్టోబర్ 08**



మచిలీపట్నం నుంచి కర్నూలు సిటీ వరకు దొనకొండ, మార్కాపూర్ రోడ్, కంభం, దిగువమెట్ట మీదుగా కొత్త రైలు ప్రవేశపెట్టేందుకు కేంద్ర రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర రైల్వే, సమాచార.. ప్రసార, ఎలక్ట్రానిక్స్ అండ్ సమాచార సాంకేతిక శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్, ఒంగోలు పార్లమెంట్ సభ్యుల మాగుంట శ్రీనివాసులు రెడ్డి కి అధికారికంగా లేఖ ద్వారా సమాచారం అందించారు. ప్రయాణికుల అవసరాలు, రైలు సేవల నిర్వహణ అవసరాలకు అనుగుణంగా భారతీయ రైల్వేలు నిరంతరం సేవలను విస్తరిస్తూ, ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు, ప్రాంతీయ రవాణా అనుసంధానాన్ని కల్పిస్తున్నాయని మంత్రి తెలిపారు. మచిలీపట్నం -- కర్నూలు సిటీ మధ్య దొనకొండ, మార్కాపూర్ రోడ్, కంభం, దిగువమెట్ట మీదుగా కొత్త రైలు సేవకు ఆమోదం లభించడం పట్ల ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ రైలు సేవ ప్రారంభంతో ప్రకాశం, నంద్యాల, కర్నూలు తదితర ప్రాంతాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగుపడటంతో పాటు, ప్రాంతీయ రవాణా అనుసంధానం బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు.



# అద్దంకిలో అభివృద్ధి ఎక్కడ?

### మంత్రి గొట్టిపాటిని నిలదీసిన చింతలపూడి.
### 20 ఏళ్ల రాజకీయ అనుభవంతో నియోజకవర్గానికి ఏం చేశారు?
### ప్రెస్‌మీట్‌లో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్. అశోక్ కుమార్ ధ్వజం.



**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) అక్టోబర్ 8**

అద్దంకి నియోజకవర్గంలో అభివృద్ధి జాడే లేదని, 20 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్. చింతలపూడి అశోక్ కుమార్ తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ తీరుపై, స్థానిక సమస్యలపై విరుచుకుపడ్డారు.

**అక్రమ కేసులు పెడితే పోలీసులకూ చర్యలు తప్పవు..**

పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న కార్యకర్తలను, రానున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులను లక్ష్యంగా చేసుకుని కొందరు పోలీసులు అక్రమ కేసులు, పంచాయితీలతో బెదిరింపులకు దిగుతున్నారని అశోక్ కుమార్ మండిపడ్డారు. ఈ సందర్భంగా పోలీసులను ఉద్దేశించి ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గి అక్రమ కేసులు బనాయిస్తున్న పోలీసులు



ఆలోచించుకోవాలని, రేపు ప్రభుత్వం మారిన తర్వాత మీ పిల్లలపై కూడా ఇవే తరహా కేసులు పెడితే మీ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. చట్టాన్ని ఉల్లంఘించి ప్రతిపక్ష శ్రేణులను వేధిస్తున్న అధికారులపై రానున్న రోజుల్లో చట్టపరంగా తప్పకుండా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

**ఆసుపత్రిలో వసతులు శూన్యం.. బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలి..**

సింగరకొండ దేవస్థానం ఈ.వో చేసిన తీవ్రమైన అవకతవకలను కేవలం సస్పెన్షన్‌తో సరిపెట్టి కూటమి ప్రభుత్వం కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. చిన్నపాటి చర్యలతో చేతులు దులుపుకోవడం మానుకుని సమగ్ర విచారణ జరపాలన్నారు. మరోవైపు అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు కనీస వసతులు, సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, అటువంటి ఆసుపత్రికి అవార్డు వచ్చిందని ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడకుండా వైద్య రంగాన్ని బలోపేతం చేయాలని, అత్యవసర సేవల దృష్ట్యా అద్దంకిలో తక్షణమే 'బ్లడ్ బ్యాంక్'ను ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మానవత్వం చాటిన తహసిల్దార్ వాసుదేవరావు



**త్రిపురాంతకం పెన్ పవర్ అక్టోబర్ 08**

త్రిపురాంతకం మండలం తాహసిల్దార్ వాసుదేవరావు తనలో మానవత్వం ఉందని చాటుకున్నారు.కృష్ణాజిల్లా ఘంటసాల మండల మాజీ ఎంపీపీ భవానీ దంపతులు శ్రీశైలం మల్లికారున స్వామి దర్శనాన్ని పూర్తి చేసుకొని విజయవాడ బయల్దేరారు. త్రిపురాంతకం మండలం గొల్లపల్లి సమీపంలో భవానీ భర్త నిద్రమత్తులో ఉండటంతో కారు అదుపు తప్పి పల్టీ కొట్టింది.దీనితో దంపతుల ఇద్దరికి గాయాలు అయ్యి స్పృహ కోల్పోయారు.అటుగా వెళ్తున తహసిల్దార్ వాసుదేవరావు గమనించి కారు లో ఇరుక్కుపోయి ఇబ్బంది పడుతున్న వారిని సిబ్బంది సహాయంతో బయటకు తీసి వారిని తన కారులో త్రిపురాంతకం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.అక్కడ వారికి ప్రథమ చికిత్స చేయించి వారి బంధువులకు సమాచారం అందించారు.ఆయనకు క్షతగాత్రులు తమని కాపాడినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షా



**గిద్దలూరు,పెన్ పవర్ అక్టోబర్ 8**

రానున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై గిద్దలూరు మున్సిపల్ కార్యాలయంలో గురువారం సాయంత్రం 5:00 గంటలకు సమీక్షా సమావేశం నిర్వహించారు. సహాయ ఎన్నికల అధికారి , మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఎన్నికల అధికారులు , అదనపు ఎన్నికల అధికారులు ,సహాయ ఎన్నికల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు ఎన్నికల ప్రక్రియలో తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కమిషనర్ రమణ బాబు ఆదేశించారు. ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం, శిక్షణ వంటి అంశాలపై సమీక్షించి, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ, స్వర్ణ వార్డు సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ప్రపంచ నేత్ర దినం

**ఒంగోలు కల్చరల్, పెన్ పవర్ అక్టోబర్ 08**

ప్రపంచ నేత్ర దినం సందర్భంగా లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు అక్టోబర్ 8 నుండి 18 వరకు జరుగనున్న "విజన్ " కార్యక్రమంలో భాగంగా గురువారం మాంటిస్సోరి హై స్కూల్ లో విద్యార్థులకు దుర్గా కంటి హాస్పిటల్ సౌజన్యంతో నేత్ర పరీక్షలు నిర్వహించారు. 850 మంది విద్యార్థులు ఈ సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సిటిజెన్ అధ్యక్షులు లయన్ మామిడాల గిరినాథ్, కార్యదర్శి కసిబిసి నాగేశ్వర రావు, మాంటిస్సోరి ప్రకాష్, డీవీ రాఘవ, ప్రిన్సిపాల్ నూరుద్దీన్, దుర్గా కంటి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఆడ ,మగ తేడా లేకుండా ప్రతి పిల్లలను చదివించాలి

### లింగ వివక్ష వద్దు వరకట్నం ఒక దురాచారం






**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 08**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశముల మేరకు గురువారం గిద్దలూరు కోర్టుల ప్రాంగణం నుండి బయలుదేరిన నడక ర్యాలీ మానవహారం కార్యక్రమంలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన, గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో పాటిస్తున్న సాంఘిక దురాచారం.... ఆడపిల్లకు కట్నం ఇవ్వడమని, దానిని నిర్మూలించాలంటే లింగ వివక్ష చూపకుండా , ఆడ, మగ తేడా లేకుండా, పిల్లలందరినీ చదివించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగ విలువలను తెలుసుకొని, వాటిని కాపాడు కోవలసిన బాధ్యత కూడా ప్రతి పౌరునిపై ఉందన్నారు. కట్నం వద్దు – కోడలు కన్నీళ్లు వద్దు, వరకట్నం వద్దు – ఆడపిల్లే మనకు ముద్దు , చదువుకునే హక్కు ప్రతి బిడ్డ హక్కు అంటూ అందరిలో చైతన్యం నింపారు. గిద్దలూరు ఫస్ట్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. భరత్ చంద్ర మాట్లాడుతూ ప్రతిరోజు మీడియేషన్ ద్వారా కేసులను పరిష్కరించు కొనే అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.ఎన్. శేషశయనారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఏ. తిరుమల ప్రసాద్, కార్యదర్శి బి.ఐ జాక్, ఏ.జీ.పి.ఎం. రంగారెడ్డి, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు, కోర్టుల సిబ్బందిఇతరులు పాల్గొన్నారు. పి. ఆర్. కాలనీలో గల ఎంపీపీ స్కూల్ నందు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించి,5 నుండి 14 సంవత్సరముల లోపు పిల్లలందరూ తప్పక చదువుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాల ఫలాలను ప్రతి ఒక్కరూ అందుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్.ఎం.ఎం.ఎస్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ

### డాక్టర్ మొర్రి. పిచ్చయ్య



**గిద్దలూరు:పెన్ పవర్ అక్టోబర్ 08**

గిద్దలూరు హైస్కూల్ ప్లస్‌లో 8వ తరగతి చదువుతున్న 15 మంది విద్యార్థులకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ (ఎన్.ఎం.ఎం.ఎస్) కు అవసరమైన స్టడీ మెటీరియల్‌తో పాటు పరీక్ష ఫీజును యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్య తన సొంత నిధులతో అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు సిద్దేశ్వర శర్మ ద్వారా విద్యార్థులకు మెటీరియల్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పిచ్చయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ప్రతిభ కనబరిచి స్కాలర్‌షిప్ సాధించాలని కోరారు . విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ప్రేరణ కల్పించారు. కార్యక్ర మంలో స్వామికుమార్, శ్రీరామిరెడ్డి, శేఖర్, బీబీ, ఖాదర్ వలీ తదితరులు పాల్గొని డాక్టర్ పిచ్చయ్యను అభినందించారు. స్టడీ మెటీరియల్, పరీక్ష ఫీజు అందించినందుకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# తౌషిక్ మృతి ముమ్మాటికీ హత్యే

### మౌలాబి మృతులపై సీబీఐ విచారణ జరపాలి
### 12న ఒంగోలు కలెక్టరేట్ ముట్టడికిమందకృష్ణ పిలుపు





**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ అక్టోబర్ 8**

ప్రకాశం జిల్లా సింగరాయకొండలోని శ్రీచైతన్య నవోదయ కోచింగ్ సెంటర్‌లో అనుమానాస్పద రీతిలో మృతి చెందిన విద్యార్థి సయ్యద్ తౌషిక్ మృతి ముమ్మాటికీ హత్యే నని,అతని తల్లి మౌలాబి మృతి ప్రేరేపిత ఆత్మహత్య అని,మృతులపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. గురువారం యర్రగొండపాలెం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఆడిటోరియంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు.సమావేశానికి ముస్లిం మైనార్టీ, ఎస్సీ,ఎస్టీ, బీసీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ 11 ఏళ్ల తౌషిక్ మృతికేసును నీరు కార్చడానికి ప్రయత్నం చేసిన యస్పీ,సీఐ లపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని, హై కోర్టు జడ్జి తొ, లేదా సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు. పాఠశాల యాజమాన్యం అగ్రకుల రెడ్డి కులానికి చెంది ధనబలం, రాజకీయ బలం ఉండటంతో మైనార్టీ కులానికి చెందిన టౌఫిక్, మౌలాబీ లకు న్యాయం చేయక, అధికార యంత్రంగం డబ్బుకు దాసోహం అయ్యిందని విమర్శించారు.అందరు కుల, మత, పార్టీలను పక్కన పెట్టి మానవత్వం చాటాలన్నారు.ఇద్దరి మృతి పై అనేక అనుమానాలు ఉన్నాయని, పాఠశాల యాజమాన్యం అండతో వార్డెన్ వ్యవహరించిన తీరుపై సమగ్ర విచారణ అవసరమని అన్నారు. తౌషిక్ మృతి వెనుక అసలు కారణాలను వెలికితీయాల్సిన అవసరం ఉందన్నారు. ఫోన్‌లో మాట్లాడే సమయంలో బాలుడు ఏదో సంఘటనను చూసినట్లుగా మాట్లాడుతున్నాడని, ఆ సమయంలో అక్కడ జరిగిన పరిణామాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిగితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. తన కుమారుడి మృతిపై న్యాయం కోసం పోరాడిన తల్లి మౌలాబి అదే పాఠశాల ఎదుట ఆత్మహత్యకు పాల్పడటంపైనా అనేక సందేహాలు ఉన్నాయని మందకృష్ణ మాదిగ అన్నారు. తల్లి, బిడ్డ మృతులకు కారణమైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. న్యాయం కోసం చేపట్టనున్న ఉద్యమంలో భాగంగా ఈ నెల 12న ఉదయం 11 గంటలకు ఒంగోలు కలెక్టరేట్‌ను ముట్టడించనున్నట్లు మందకృష్ణ మాదిగ తెలిపారు. ముస్లిం మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ థౌఫిక్ తండ్రి అలీ,ఎంఆర్‌పీఎస్ జాతీయ కోర్ కమిటీ చైర్మన్ డాక్టర్ మున్నంగి నాగరాజు, తౌషిక్ తండ్రి అలీ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గర్నెపూడి వినయ్‌కుమార్ మాదిగ, మండల అధ్యక్షుడు దాస్ మాదిగ, ఎంఎస్‌ఎఫ్ జిల్లా ఇంచార్జ్ చేదూరి అశోక్ మాదిగ, ఎన్టీఆర్ జిల్లా ఎంఎస్‌పీ మాజీ అధ్యక్షుడు మంద పిచ్చయ్య మాదిగ, కాకినాడ ఇన్‌చార్జి చినబాబు మాదిగ, చిత్తూరు ఇన్‌చార్జి జనరాజుపల్లి కిషోర్ మాదిగ, గుంటూరు ఎంఆర్‌పీఎస్ మాజీ అధ్యక్షుడు వేమూరి సుధీర్ మాదిగ, ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్,మౌలానా హిదాయతుల్లా, మౌలానా జుబేర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా షేక్ సైదా, వైస్సార్సీపీ నాయకులు సయ్యద్ జబివుల్లా,పల్లె సరళ, యర్రగొండపాలెం కాంగ్రెస్ ఇంచార్జి మెడ బలిమి వెంకటేశ్వర్లు, దుగ్గంపూడి బాలకృష్ణారెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు వేశపోగు సుదర్శన్, బిజెపి నాయకులు భాదరయ్య గౌడ్, దళిత నాయకులు సింగా ప్రసాద్, విహెచ్పిఎస్ నాయకులు గుమ్మా రాజయ్య, సార్ప్స్ ప్రతినిధి మంద మరియా బాబు,తదితరులు పాల్గొన్నారు.

## పీఎం సూర్య ఘర్ పథకానికి సద్వినియోగం చేసుకోవాలి

### మాదినేని లక్ష్మణ్



**సి.ఎస్.పురం,పెన్ పవర్ అక్టోబర్ 8**

విద్యుత్ వినియోగంపై కుటుంబాల ఆర్థిక భారం తగ్గించడంతో పాటు పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం సూర్య మర్ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాదినేని లక్ష్మణ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లపై సోలార్ ప్యానల్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసుకుని వినియోగించుకునే అవకాశం కలుగుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం సోలార్ ద్వారా విద్యుత్ వినియోగానికి పెద్దపీట వేస్తోందన్నారు. సోలర్ ద్వారా సూర్యశక్తిని వినియోగంలోకి తీసుకురావడం వల్ల వినియోగదారులకు విద్యుత్ ఆదా కలుగుతుందన్నారు పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా అర్హత కలిగిన వినియోగదారులకు నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం, సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ సౌకర్యం కల్పించడంతో పాటు ఓసీ, బీసీ వర్గాల వారికి సబ్సిడీతో సోలార్ విద్యుత్ సౌకర్యం అందిస్తుందన్నారు సోలార్ విద్యుత్ వినియోగించడం వల్ల విద్యుత్ ఖర్చులను తగ్గించవచ్చు అన్నారు పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సోలార్ విద్యుత్ ప్యానల్ ను ఏర్పాటు చేసుకొనుటకు ప్రతి ఒక్కరూ విద్యుత్ వినియోగదారులు సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# తాటిచెర్లలో 1.29 కోట్ల రూపాయల వ్యయంతో మంజూరైన సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

**మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో శాసనసభ్యులు అశోక్ రెడ్డికి ఘన స్వాగతం.**

**దారి పొడవునా అశోక్ రెడ్డి పై పూల వర్షం కురిపించిన పార్టీ కార్యకర్తలు, అభిమానులు**





**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 8**

కొమరోలు మండలం తాటిచెర్ల పంచాయతీలోని తాటిచెర్ల గ్రామంలో 1. 29 కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టిన రెండు సిసి రోడ్లకు గురువారం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. పల్లె పండుగ 3.0 లో భాగంగా గురువారం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కొమరోలు మండలంలో సుడిగాలి పర్యటన చేసి 11.35 కోట్ల రూపాయలతో మంజూరైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అందులో భాగంగా తాటిచెర్ల పంచాయతీలోని తాటిచెర్ల గ్రామంలో 1.29 కోట్ల రూపాయలతో మంజూరైన సిసి రోడ్లకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గురువారం శంకుస్థాపనలు చేశారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని ఆ గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే అశోక రెడ్డికి గ్రామం వెలుపల కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. అశోక రెడ్డిని వెంకటేశ్వర్లు యాదవ్ శాలువా గజమాలతో ఘనంగా సన్మానించి, మేళ తాళాలు, తప్పెట్లతో, బాణసంచా కాల్పులతో, అడుగడుగున పూల వర్షం కురిపిస్తూ వేదిక వద్దకు భారీ ర్యాలీగా తరలించారు. వేదిక వద్ద ఏర్పాటుచేసిన తాడేమ్మ వారి విగ్రహం వద్ద నుంచి స్వర్ణ గ్రామ కార్యాలయం వరకు 50 లక్షల రూపాయలతో నిర్మించి తలపెట్టిన సిమెంట్ రోడ్డు శిలాఫలకానికి శాసనసభ్యులు శంకుస్థాపన చేశారు. అనంతరం నంద్యాల ఒంగోలు హైవే నుంచి తాడేమ్మ వారి విగ్రహం వరకు 79 లక్షలు రూపాయలతో నిర్మించ తలపెట్టిన సిమెంట్ రోడ్డుకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆ సందర్భంగా బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అశోకు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి,ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నదని,గత వైసీపీ విధ్వంసకర పాలనలో రాష్ట్రం ఎంతో నష్టపోయిందని,ప్రజా సంక్షేమం అడుగంటిపోయిందని, దీనితో రాష్ట్రం అన్ని విధాలుగా తీవ్రంగా నష్టపోయిందని ఆయన పేర్కొన్నారు.ఆ స్థితి నుంచి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించి గ్రామాల అభివృద్ధికి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు.పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని భావించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి నాయకుల ప్రోత్సాహంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తాను గతంలో శాసనసభ్యులుగా చేసిన కాలంలో, ప్రస్తుతం శాసనసభ్యునిగా ప్రమాణ స్వీకరించినప్పటి నుంచి గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిరంతరం చేస్తున్న కృషి నియోజకవర్గ ప్రజలకు కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తున్నదని ఆయన తెలిపారు. అందువలన రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో గిద్దలూరు నగర పంచాయతీ తో పాటు నియోజకవర్గంలోని 6 మండలాలలోని ఎంపీటీసీ, జడ్పిటిసి సర్పంచుల పదవులను ఏకపక్షంగా కూటమి పార్టీల అభ్యర్థులు కైవసం చేసుకునేందుకు కృషి చేస్తూ,తనకు ఆశీర్వాదాలు అందిస్తూ పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా, తాటిచెర్ల పంచాయితీ అభివృద్ధి కామునికునిగా, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులుగా,సేవా కార్యకర్తగా, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ మండల అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ అభినందనీయులని ఆయన ప్రజల హర్షధ్వనాల మధ్య పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ సతీమణి,శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ సభ్యురాలు బోనేని రమణమ్మ, కొమరోలు సహకార సంఘం అధ్యక్షులు ముత్తుముల సంజీవరెడ్డి, ఎడమకలు సహకార సంఘం అధ్యక్షులు బిజ్జం రవీంద్రారెడ్డి, దద్దవాడ మాజీ సర్పంచ్ బిజ్జుం వెంకటరామిరెడ్డి, గిద్దలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, డైరెక్టర్లు హసీనా, తిరుమలరెడ్డి, నారాయణ, తోపాటు పలువురు మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు తాటిచెర్ల క్లస్టర్ ఇన్చార్జి పందనబోయిన భూపాల్, ఆ పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు , కొమరోలు మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ వంగ ఆశాజ్యోతి, ఎంపీడీవో రమేష్ బాబు, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్, ఏవో సయ్యద్ కలియుముల్లా ఖాద్రి, తాసిల్దార్ భాగ్యలక్ష్మి, ఎపిఓ మహాలక్ష్మి దేవి, పంచాయతీరాజ్ ఏఈ జి ఈరయ్య, తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పగడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికలు

**- జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు**





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ అక్టోబర్ 08**

స్థానిక సంస్థల ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించేందుకు ప్రత్యేక దృష్టి సారించామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. ఈ దిశగా జిల్లాల యంత్రాంగం సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేతా గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ తో పాటు ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, జెడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ అనుపమ, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు మమ్మురం చేసామన్నారు. ఎన్నికల కమిషన్ నుంచి సామాగ్రి వచ్చిందని, జిల్లాస్థాయిలో అవసరమైన సామగ్రిని సమకూర్చుకునేందుకు టెండర్లను పిలిచామని చెప్పారు. ఎన్నికల విధులపై సిబ్బందికి అవగాహన కల్పించేలా మాక్ పోలింగ్ కూడా నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు వివరించారు.

## కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సి ఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

**- పాల్గొన్న ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి**



**ఒంగోలు కలెక్టరేట్, పెన్ పవర్ అక్టోబర్ 08**

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం కేంద్ర జలశక్తి మంత్రి సి. ఆర్. పాటిల్ తో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఇతర పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు.

# కుల రాజకీయాలు చేయొద్దు

**- నాకు కులాలు అంటగట్టేందుకు కొందరి ప్రయత్నం -అన్ని సామాజిక వర్గాలు నాకు సమానమే**

**- అంకభూపాలపురంలో 1.48 కోట్లతో తారురోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**





**వలేటివారిపాలెం పెన్ పవర్, అక్టోబర్ 8:**

నా గెలుపులో అందరి కృషి ఉంది. నాకు అన్ని సామాజిక వర్గాలు సమానం. వచ్చిన ప్రతి ఒక్కరికి పనిచేసి పంపడమే నాకు తెలుసు. అలాంటి నాకు కులాల్ని అంటగట్టాలని కొందరు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. కుల రాజకీయాలు చేయొద్దని కోరుతున్నాను. లింగసముద్రం మండలం అన్నెబోయినపల్లి గ్రామంలో గంగమ్మ జాతర విషయంలో నా జోక్యం ఏమీలేదు. రెండు సామాజిక వర్గాల మధ్య చిన్న గొడవ ఉంది. అందరూ మాట్లాడుకుని జాతర జరుపుకోవాలని సూచించాను. కానీ వినకుండా కోర్టుకు వెళ్లారు. కానీ నేను జాతర ఆపినట్లు కొందరు మాట్లాడటం సరికాదు అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వివరించారు. వలేటివారిపాలెం మండలం అంకభూపాలపురం నుంచి చుండి క్రాస్ రోడ్డు వరకు నిర్మించబోయే తారురోడ్డు పనులకు నాగేశ్వరరావు గురువారం శంకుస్థాపన చేశారు. పల్లె పండుగ 3.0 ద్వారా ఈ రోడ్డు నిర్మించేందుకు 1.48 కోట్లు మంజూరయ్యాయి. శంకుస్థాపన అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు గ్రామస్తులు ఈ రోడ్డు గురించి అడిగారని, అంకభూపాలపురం నుంచి చుండి స్కూల్ కు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నట్లు విద్యార్థులు చెప్పారని గుర్తుచేశారు. కొత్తగా తారురోడ్డు నిర్మాణంతో అందరి కష్టాలు తొలగిపోబోతున్నాయని చెప్పారు. పల్లెపండుగ ద్వారా 3 విడతలలో నియోజకవర్గంలో సీసీ, తారు రోడ్ల నిర్మాణానికి 75 కోట్లు విడుదలయ్యాయని చెప్పారు.

అందులో వలేటివారిపాలెం మండలానికి 23 కోట్లు కేటాయించామని తెలిపారు. అంకభూపాలపురం గ్రామంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా 11 లక్షలు ఆర్థిక సహాయం అందించామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. 6 గోకులం షెడ్లు నిర్మించామని, పంచాయతీ నిధులు ద్వారా 10 లక్షల విలువైన అభివృద్ధి పనులు ఈ రెండేళ్లలో జరిపించామని చెప్పారు. గ్రామంలో బిసి, ఎస్సీ ఎస్టీలకు త్వరలోనే ఇళ్ల స్థలాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వెలుగొండ జలాలను కందుకూరు తీసుకొచ్చేందుకు చంద్రబాబు నాయుడు గారు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. మండలంలోని అన్ని చెరువులను నింపేలా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లావణ్య, ఇన్చార్జి ఎంపీడీవో రాంబాబు, పంచాయతీరాజ్ డిఇ మాలకొండయ్య, మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు చుంచు శ్రీనివాసులు, స్థానిక నాయకులు పెగడ శ్రీను, మోహన్, శిరిగిరి కొండారెడ్డి, చెరువుపల్లి మాల్యాద్రి, సాంబయ్య, కామినేని అశోక్, శనివారపు మాల్యాద్రి, లింగాలదిన్నె వెంకటేశ్వర్లు, వలేటి నరసింహం, వెంకటేశ్వర్లు, గుత్తా మహేశ్వరరావు, ఘట్టమనేని లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మనపాలెం ప్రజలకు ఇబ్బంది లేకుండా సర్వీస్ రోడ్డు నిర్మించాలి

**ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్డు పనులను పరిశీలించిన మంత్రి గొట్టిపాటి. రవికుమార్.**

**సమస్యలను దృష్టిలో ఉంచుకుని పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశం.**





**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) అక్టోబర్ 8:**

కొరిశపాడు మండలం, తిమ్మనపాలెం గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ అధికారులను ఆదేశించారు. తిమ్మనపాలెం వద్ద జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా జరుగుతున్న సర్వీస్ రోడ్డు పనులను గురువారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**మురుగునీరు ఇళ్లలోకి చేరకుండా పక్కా చర్యలు..**

సర్వీస్ రోడ్డు నిర్మాణం కారణంగా వర్షపు నీరు, మురుగునీరు సాఫీగా వెళ్లేందుకు సరైన మార్గం లేక ఇళ్లలోకి చేరుతోందని స్థానిక గ్రామస్తులు మంత్రి దృష్టికి తెచ్చారు. దీనిపై తక్షణమే స్పందించిన మంత్రి గొట్టిపాటి.. గ్రామంలోకి నీరు చేరకుండా, వర్షపు నీరుతో పాటు మురుగునీరు సజావుగా బయటకు వెళ్లేలా వెంటనే తగిన డ్రైనేజీ మార్గాన్ని ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల వల్ల ప్రజలకు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తమ సమస్యపై వేగంగా స్పందించి పరిష్కారానికి చొరవ చూపినందుకు తిమ్మనపాలెం గ్రామస్తులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కనిగిరి పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

## అధికారులకు కీలక ఆదేశాలు



**మార్కాపురం (స్టాఫ్ రిపోర్టర్) పెన్ పవర్ అక్టోబర్ 08**

మార్కాపురం జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా గురువారం కనిగిరి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో పోలీసు యంత్రాంగాన్ని పూర్తిగా అప్రమత్తం చేసే దిశగా ఆయన ఈ తనిఖీలు చేపట్టారు. స్టేషన్ కు చేరుకున్న వెంటనే స్టేషన్ పరిసరాలు, పరిశుభ్రత, స్టేషన్ రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల పరిస్థితి, ఎన్నికలకు సంబంధించి ఇప్పటివరకు సేకరించిన సమాచారం, స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.

**పోలింగ్ కేంద్రాలపై ముందస్తు సమాచారం సేకరించాలి..**

రానున్న స్థానిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ముందుగానే సేకరించి సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్ర భవనం పరిస్థితి, ప్రవేశ,నిష్క్రమణ మార్గాలు, విద్యుత్ సౌకర్యం, తాగునీరు, టాయిలెట్లు, వాహనాల పార్కింగ్ స్థలం, భద్రతాపరంగా అనుకూలత వంటి అన్ని అంశాలను పరిశీలించి నివేదిక తయారు చేయాలని ఆదేశించారు.అలాగే గత ఎన్నికల సమయంలో ఏయే పోలింగ్ కేంద్రాలు, గ్రామాల్లో ఘర్షణలు, కేసులు, వివాదాలు జరిగాయో వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కనిగిరి ఎస్ఐకి సూచించారు. గత ఎన్నికల అనుభవాలను విశ్లేషించి సమస్యాత్మక గ్రామాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి, అక్కడ అదనపు భద్రతా బలగాలను మోహరించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు.

**రౌడీషీటర్లు, పెండింగ్ వారెంట్లపై ప్రత్యేక నిఘా..**

పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, పాత నేరస్తులు, ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాలని ఎస్పీ ఆదేశించారు. అలాంటి వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించి, అవసరమైన చోట పీఐఆర్ లు నమోదు చేసి ఎమ్మార్వో వద్ద హాజరుపరచి బైండోవర్ చేయించాలని, వారి ప్రవర్తనపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని స్పష్టం చేశారు.పెండింగ్ లో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్ ముద్దాయిల ఆచూకీని గుర్తించి అరెస్ట్ చేయాలని, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామానికి సంబంధించిన శాంతిభద్రతల పరిస్థితిపై కానిస్టేబుళ్ల ద్వారా ముందస్తు సమాచారం సేకరించాలని, గ్రామాల్లోని ముఖ్య వ్యక్తులు, సున్నితమైన ప్రాంతాలు, పాత భూవివాదాలు, రాజకీయ విభేదాలపై ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రివెంటివ్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.

## అవినీతిని.. విధుల్లో అలసత్వాన్ని సహించేది లేదు

**- డీఎంఈ డాక్టర్ విష్ణువర్ధన్**

**- జీఎంసీ, జీజీహెచ్‌లను సందర్శించిన డీఎంఈ**





**ఒంగోలు క్రైమ్, పెన్ పవర్ అక్టోబర్ 08**

అవినీతిపై ప్రభుత్వం అత్యంత కఠిన వైఖరిని అవలంబిస్తోందని, ఏ రూపంలో అవినీతి జరిగినా తీవ్రంగా పరిగణించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డీఎంఈ డాక్టర్ విష్ణువర్ధన్ హెచ్చరించారు. గురువారం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) డాక్టర్ విష్ణువర్ధన్ ప్రభుత్వ వైద్య కళాశాల (జీఎంసీ), ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లను సందర్శించారు. ముందుగా ఆసుపత్రిలోని క్యాజువాలిటీ (అత్యవసర విభాగం), క్యాథ్‌ల్యాబ్, ఎన్ఐసీయూ విభాగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, సదుపాయాలపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్య విద్య, ఆసుపత్రి నిర్వహణపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అవినీతికి పాల్పడితే సస్పెన్షన్‌తో పాటు సంబంధిత ఉద్యోగుల సర్వీసు, భవిష్యత్‌పై తీవ్ర ప్రభావం పడుతుందని, కుటుంబ ప్రతిష్ఠ దిగజారుతుందని స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీలు, టీచింగ్ హాస్పిటళు వ్యాపార కేంద్రాలు కావని, ప్రజల ప్రాణాలను కాపాడే పవిత్ర సంస్థలని, ఉద్యోగులు నైతిక విలువలతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు, జీఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవాణి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మస్తాన్ బాషా, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్ కుమార్,డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ తిరుపతిరెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. ఏడుకొండలరావు, సంబంధిత విభాగాల ప్రొఫెసర్లు, వైద్యులు, పరిపాలనా సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లులు, పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలి

**కొండమంజులూరు, జనకవరంలో ముగిసిన 'పోషణ మాసోత్సవాలు'**



**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) అక్టోబర్ 8:**

మహిళా, శిశు సంక్షేమ శాఖ కొరిశపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని జె.పంగులూరు మండలంలో పోషణ మాసోత్సవాలు గురువారంతో ఘనంగా ముగిశాయి. మండలంలోని కొండమంజులూరు-3, జానకవరం గ్రామాల్లో పోషణ మాహోత్సవాల ముగింపు కార్యక్రమాలను నిర్వహించారు. కొండమంజులూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని నిత్యం ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారానే రక్తహీనత, పోషకాహార లోపాలను అధిగమించవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుజాత, శ్రీదేవి, అంజమ్మ, ఏఎన్ఎం శ్రావణి, ఎంఎస్‌కే అనీష, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు. అదేవిధంగా జానకవరం గ్రామంలో జరిగిన పోషణ మాహోత్సవ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జయప్రద పాల్గొని తల్లులకు పోషకాహార ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త రాణి, స్థానిక తల్లులు పాల్గొన్నారు.

## 28 మందికి మద్యం దుకాణాల కేటాయింపు

**ఒంగోలు క్రైమ్, పెన్ పవర్ అక్టోబర్ 08**

ప్రకాశం జిల్లా పరిధిలో నోటిఫై చేసిన మొత్తం 45 మద్యం దుకాణాలకు గాను అర్హత కలిగి 28 మద్యం షాపులకు గురువారం ఉదయం 08.00 గంటలకు డ్రాల్ ఆఫ్ లాట్స్ ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ఒంగోలు డిస్ట్రిక్ట్ రెవెన్యూ అధికారి కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నందు డ్రాల్ ఆఫ్ లాట్స్ నిర్వహించారు. ఈ డ్రాల్ ఆఫ్ లాట్స్ ప్రక్రియ లో 28 మంది దరఖాస్తుదారులు విజయవంతముగా మద్యం షాపులను దక్కించుకొన్నారు. ఈ డ్రాల్ ఆఫ్ లాట్స్ ప్రక్రియ లో ప్రకాశం జిల్లా డిప్యూటి కమీ షనర్ ఆఫ్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ కె. హేమంత్ నాగరాజు, ఎస్.కె. ఆయేషా బేగం, జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి, ప్రకాశం జిల్లా పాల్గొన్నారు.



# గంగమ్మ జాతర ఆపడంలో తన ప్రమేయం లేదని ఎమ్మెల్యే ఇంటూరి ప్రమాణం చేస్తారా? -మిరియం శ్రీనివాసులు

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం అక్టోబర్ 8:**

నాకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి ఎలాంటి ఆస్తుల తగాదాలు లేవనీ అన్నెబోయినపల్లి గ్రామ గంగమ్మ జాతర జరపటమే నా ఏకైక లక్ష్యం తప్ప మరొకటి కాదని యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మిరియం శ్రీనివాసులు గురువారం ఒంగోలు ఎంసీఏ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ నిన్న కందుకూరు తెలుగుదేశం పార్టీ ఆఫీసులో కొందరు నా కులమిత్రులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాపై వ్యక్తిగతంగా మాట్లాడిన విషయాలపై వివరణ ఇస్తూ ఈనెల 5వ తేదీన వందలాదిమంది యాదవులు గంగమ్మ జాతర జరపాలని దాసరి మాల్యాద్రి పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని భారీ ధర్నా చేస్తే అది నా ఒక్కడి ధర్నా కాదని వేలాదిమంది యాదవుల ఆత్మగౌరవ ధర్నా అని శ్రీనివాసులు అన్నారు. ఎక్కడైనా ఒక యాదవునికి అన్యాయం జరిగితే మేము సంఘం తరపున పోరాడుతామని అంతేకానీ వారు ఏ పార్టీ అని చూడమని చెప్పారు. ఒంగోలులో జరిగిన ధర్నా గురించి తప్పో ఒప్పో చెప్పాలి తప్ప నాపై వ్యక్తిగతంగా విమర్శలు చేయించడం ఎమ్మెల్యే కి తగదన్నారు. అన్నెబోయిన పల్లె గ్రామస్తులు నా దగ్గరకు వచ్చినప్పుడు నేను నేరుగా గ్రామస్తులని తీసుకొని ఎమ్మెల్యే ఇంటికి వెళ్లానని అప్పుడు నేను ఆఫీసుకు వస్తున్నాను వెళ్ళండి అనగా ఆఫీసులో కలిసి జాతర గురించి చెప్పగా ఆచారాలు ఎక్కడ ఉన్నాయి జరగటానికి వీల్లేదు అని హేళనగా కనీస గౌరవం లేకుండా మాట్లాడటం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. మేము అడుగుతున్నది గంగమ్మ జాతర గురించి మరియు మాల్యాద్రి పై పెట్టిన అక్రమ కేసు గురించి తప్ప ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి గురించి గానీ



పదవుల కేటాయించిన విషయంలో కానీ ఎమ్మెల్యే గురించి వ్యక్తిగతంగా కానీ మేము ఎక్కడ ఎప్పుడు మాట్లాడలేదని మాట్లాడవలసిన అవసరం కూడా లేదని యాదవులకు జరిగిన అన్యాయం పై మాత్రమే తప్ప వ్యక్తిగతంగా విమర్శలు చేయలేదని శ్రీనివాస్ అన్నారు. మేము ఏనాడు కూడా కులాల మధ్య చిచ్చు పెట్టలేదని యాదవ కుల ఆత్మగౌరవం కోసమే మాట్లాడుతాము తప్ప మరొకటి కాదు అని అన్నారు. తను చేసిన తప్పును సమర్ధించుకుంటూ యాదవుల మధ్య వైసీపీ యాదవులు, టీడీపీ యాదవులు అని విభేదాలు, గొడవలు సృష్టించాలని ప్రయత్నం చేయటం మంచి పద్ధతి కాదని అన్నారు. మాకు ఏపార్టీ అయినా సమానమే అని ఎవరు మంచి చేస్తే వారికి సపోర్ట్ చేస్తామని, గత ప్రభుత్వం లో ఒంగోలు కలెక్టరేట్ వద్ద వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరకం గా మేము చేసినన్ని కార్యక్రమాలు టీడీపీ వారు కూడా చేయలేదని, ఏ పార్టీ వారైనా యాదవులకు అన్యాయం జరిగితే మేము వారి తరపున పోరాటం చేస్తామని తెలిపారు. నేను అన్నెబోయినపల్లె గ్రామస్తులను తీసుకుని ఎమ్మెల్యేని



కలిసింది నిజం కాదా? ఎమ్మెల్యే మమ్మల్ని హేళనగా మాట్లాడింది నిజం కదా? మేము ఎమ్మెల్యే ని కలవలేదని నిన్న ప్రెస్ మీట్ పెట్టిన నా కుల సోదరులు కానీ, ఎమ్మెల్యే గానీ ప్రమాణం చేయగలరా అని మిరియం శ్రీనివాసులు ప్రశ్నించారు. నా మీద కావాలంటే మీ పార్టీ లోని మీ కమ్మ కులస్తులతో మాట్లాడించవచ్చు కదా, మా కులం వారితోనే మాట్లాడించి మాకు మాకు విభేదాలు సృష్టించాలని ఈ కుటిల ప్రయత్నాలు మానుకోవాలని ఇంటూరికి హితవు పలికారు. నిన్న మాట్లాడిన యాదవ సోదరులందరూ మీకు పార్టీలో పదవులు వచ్చినందుకు సంతోషమని వీలైతే నలుగురికి సహాయం చేయండి అంతే కానీ దయచేసి కులాన్ని పార్టీల వారీగా విభజించవద్దని చెప్పారు.ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దూళ్ల అప్పారావు, అమ్మనబోయిన మాధవ, అన్నే బోయినపల్లె గ్రామ యాదవులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్‌లో కాంట్రాక్టు పోస్టులకు వాక్-ఇన్ ఇంటర్వ్యూలు

**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 08**

ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ, నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ పరిధిలో వివిధ అటవీ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను అవుట్‌సోర్సింగ్ పద్ధతిన భర్తీ చేస్తున్నట్లు ప్రాజెక్ట్ టైగర్ డిప్యూటీ డైరెక్టర్ నిషా కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ టైగర్ డిప్యూటీ డైరెక్టర్ నిషా కుమారి మాట్లాడుతూ, అర్హులైన అభ్యర్థులు అక్టోబర్ 12, 2026న గిద్దలూరు మండలం గుండ్లకమ్మ రేంజ్ పరిధిలోని 'వన విహారి, దిగువమెట్ట' వద్ద నిర్వహించే వాక్-ఇన్ ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు.



**భర్తీ చేయనున్న పోస్టుల వివరాలు:**

వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ - 01 పోస్టు

అర్హత: బి.వి.ఎస్.సి & ఎం.హెచ్. తో పాటు సంబంధిత విభాగంలో అనుభవం.

రిపోర్టింగ్ సమయం: ఉదయం 09:30 గంటలకు. వెటర్నరీ అసిస్టెంట్ - 03 పోస్టులు

అర్హత: డిప్లొమా ఇన్ వెటర్నరీ సైన్స్ / యానిమల్ హస్బెండ్రీ.

రిపోర్టింగ్ సమయం: ఉదయం 09:30 గంటలకు. బయోలాజిస్ట్ - 02 పోస్టులు

అర్హత: ఎమ్ ఎస్ సి(లైఫ్ సైన్స్ / వైల్డ్‌లైఫ్ సైన్స్ / జువాలజీ / ఇకాలజీ / ఎన్విరాన్మెంటల్ సైన్స్).

రిపోర్టింగ్ సమయం: ఉదయం 09:30 గంటలకు. డేటా సైంటిస్ట్ - 05 పోస్టులు

అర్హత: ఎంటెక్ / ఎం ఎస్ సి / బీటెక్ / బి.ఇ / బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్ / ఐటి / డేటా సైన్స్ / జిఐఎస్) మరియు ఎమ్మెస్ ఎక్సెల్, పైతాన్/ఆర్/ఎస్.క్యూ.ఎల్ పరిజ్ఞానం.

రిపోర్టింగ్ సమయం: మధ్యాహ్నం 02:30 గంటలకు. టెక్నికల్ అసోసియేట్ - 01 పోస్టు

అర్హత: బీటెక్ (సివిల్ ఇంజనీరింగ్) లేదా ఎమ్మెస్సీ (ఫారెస్ట్రీ). రిపోర్టింగ్ సమయం: మధ్యాహ్నం 02:30 గంటలకు.

**అభ్యర్థులకు ముఖ్య సూచనలు:**

ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు , సవీజీసంగస్ ధృవీకరించిన జిరాక్స్ ప్రతులతో నిర్ణీత సమయానికి హాజరుకావాలని తెలిపారు

నియామక ప్రక్రియలో మార్పులు చేర్పులు చేయడం లేదా రద్దు చేసే సర్వాధికారాలు అటవీ శాఖ ఉన్నతాధికారులకు ఉంటాయని డిప్యూటీ డైరెక్టర్ నిషాకుమారి తెలిపారు.

## ఎన్డిఏ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన విశ్వకర్మ లబ్ధిదారులు



**సి.ఎస్.పురం,పెన్ పవర్ అక్టోబర్ 8**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా లబ్ది పొందిన కంబాల రోశయ్య, చింతగుంట రూపేష్, నాగ ప్రసాద్ గురువారం రాష్ట్ర మాజీ బిజెపి కార్యవర్గ సభ్యులు, మండల బీజేపీ ఇన్చార్జి కొండిశెట్టి వెంకటరమణయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీతో పాటు పథకం ద్వారా లబ్ధి పొందేందుకు సహకరించిన బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనలో భాగంగా వారం రోజుల పాటు ప్రభుత్వం శిక్షణ అందించిందన్నారు. శిక్షణలో పాల్గొన్నందుకు రూ.4,500 గౌరవ వేతనం అందించడంతో పాటు రూ.15 వేల విలువైన పనిముట్లను అందజేశారని తెలిపారు. స్వయం ఉపాధి అభివృద్ధికి బ్యాంకు రుణాల సౌకర్యం కూడా కల్పించారని తెలిపారు పథకం ద్వారా సంప్రదాయ వృత్తిదారులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ స్వయం ఉపాధికి ప్రోత్సాహం అందిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తమతో దరఖాస్తులు చేయించి పథకం ద్వారా లబ్ధి పొందేలా సహకరించిన కొండిశెట్టి వెంకటరమణయ్యకు, బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం ఫోటో,పేరు మాయం..!

**దోర్నాల మండలం వై. చెర్లోపల్లి లో రెండు శంకుస్థాపనలు**

**ఒకే ఊరిలో రెండు శిల ఫలకాలు.. రెండింటిలోనూ సీఎం ఫోటో, పేరు గల్లంతు**

**సిట్టింగ్ వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి పేరు ఉంది.. సీఎం పేరే లేదు**

**ప్రభుత్వ నిధులు.. ఇన్చార్జ్ హంగామా.. సీఎం పేరుకు మొండిచెయ్యి**

**వైరల్ అవుతున్న ఫోటోలు.. టీడీపీ శ్రేణుల్లో ముసలముసలాలు**





**మార్కాపురం స్టాఫ్ రిపోర్టర్ / యర్రగొండపాలెం పెన్ పవర్ అక్టోబర్ 08**

యర్రగొండపాలెం నియోజకవర్గం దోర్నాల మండలం వై చర్లపల్లి గ్రామంలో గురువారం జరిగిన రెండు ప్రభుత్వ కార్యక్రమాల శిలాఫలకాలు ఇప్పుడు నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారాయి. రెండు ఫలకాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేరు, ఫోటో లేకపోవడంతో స్థానికంగా తీవ్ర చర్చ జరుగుతోంది.

**ఒకే రోజు రెండు శంకుస్థాపనలు.. రెండింటిలోనూ ఒకే తీరు..**

వై చర్లపల్లిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గ్రామ పంచాయతీ మరియు జాతీయ ఆరోగ్య మిషన్ నిధులతో రెండు భవనాలకు ఒకే రోజు శంకుస్థాపన జరిగింది. ఒకటి 47.60 లక్షలతో సర్వ గ్రామ భవనం (గ్రామ సచివాలయం) కాగా, రెండోది 25 లక్షలతో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ - విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం. రెండు కార్యక్రమాలకు ప్రారంభకులుగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, సభాధ్యక్షులుగా యర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పేర్లు ఉన్నాయి. విశిష్ట అతిథులుగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు, ఎంపీ మాగుంట, సిట్టింగ్ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పేర్లు ఉన్నా, రెండు ఫలకాలపై కూడా ముఖ్యమంత్రి ఫోటో, పేరు మాత్రం ఎక్కడా లేవు.

**నిబంధనల ప్రకారం తప్పు కాకపోయినా.. పార్టీలో చర్చ..**

గ్రామ స్థాయి భవనాల ఫలకాలపై సీఎం పేరు తప్పనిసరి అనే జీవో లేదు. అయినప్పటికీ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇది చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం అని ప్రతి సభలో చెబుతున్న తరుణంలో ప్రభుత్వ నిధులతో కట్టే భవనాలపై సీఎం పేరు లేకపోవడం టీడీపీ కార్యకర్తలకే రుచించడం లేదు.

**ఒకే ఊరిలో రెండుసార్లు.. అధికారుల తప్పిదమా, నేతల నిర్లక్ష్యమా..**

ఒకే గ్రామంలో, ఒకే రోజు జరిగిన రెండు ప్రభుత్వ కార్యక్రమాల్లో రెండుసార్లూ సీఎం పేరు గల్లంతు కావడం వెనుక అధికారుల నిర్లక్ష్యమా లేక స్థానిక నాయకత్వం తప్పిదమా అనే చర్చ మొదలైంది. ఈ ఫలకాల ఫోటోలు ఇప్పుడు స్థానిక వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ కావడంతో మన ప్రభుత్వం కడితే మన సీఎం పేరే లేకపోతే ఎలా, ఇది వైసీపీకి ఆయుధం ఇచ్చినట్లే అని టీడీపీ శ్రేణులు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.

**ఇకపై అయినా మార్గదర్శకాలు ఇవ్వాలని డిమాండ్..**

ఈ రెండు ఫలకాల వ్యవహారం నియోజకవర్గ వ్యాప్తంగా చర్చకు దారి తీయడంతో, భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా పార్టీ అధిష్టానం నుండి స్పష్టమైన మార్గదర్శకాలు రావాలని, ప్రభుత్వ లోగో, సీఎం పేరు తప్పనిసరిగా ఉండేలా చూడాలని కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

## వర్షం కోసం రైతులు ఎదురుచూపులు

**ఎండుతున్న పంటలు దిగుబడిపై రైతుల్లో ఆందోళన**



**సి.ఎస్.పురం,పెన్ పవర్ అక్టోబర్ 8**

ఆకాశం వైపు ఆశగా చూస్తున్న రైతులకు వరుణుడు ముఖం చాటేయడంతో పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది. ఎల్నినో ప్రభావంతో ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడం, మరోవైపు 15 రోజులుగా వర్షాలు లేకపోవడంతో ఇప్పటికే సాగు చేసిన పంటలకు పెట్టుబడులు పెట్టిన రైతుల్లో ఆందోళన రోజురోజుకూ పెరుగుతోంది.15 రోజుల క్రితం కురిసిన వర్షాలతో మండలంలోని పలువురు రైతులు పొలాల్లో పంటల సాగు చేపట్టారు. వర్షం కురిసిన వెంటనే పొలాలను సిద్ధం చేసుకుని విత్తనాలు వేశారు. అయితే ఆ తర్వాత వరుణుడు కరుణించకపోవడంతో మొలకెత్తిన పంటలకు తగిన తేమ అందకపోవడం, పగటి ఉష్ణోగ్రతలు పెరగడంతో పంటలు ఎండుముఖం పడుతున్నాయి. మరికొద్ది రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే పంటలు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంటల సాగు కోసం రైతులు విత్తనాలు, ఎరువులు, దుక్కులు, కూలీలకు పెద్ద మొత్తంలో ఖర్చు చేశారు. కొందరు రైతులు వడ్డీలకు డబ్బులు తెచ్చి మరీ పెట్టుబడులు పెట్టారు. తీరా పంట చేతికందే సమయంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పెట్టిన పెట్టుబడులు తిరిగి వస్తాయో లేదోనన్న ఆందోళన చెందుతున్నారు మరోవైపు భూగర్భ జలాలలో నీరు తగ్గిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు వర్షాలు మరింత కొంతకాలం ఆలస్యమైతే పంటలపై మాత్రమే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పైన ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు కూలీలు ఆందోళన చెందుతున్నారు వరుణ దేవుడు కరుణించి వర్షాలు కురిపించి పంటలను కాపాడాలని దేవుడిని కోరుకుంటున్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

